COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :** **తేది : 1 జూన్, 2020.**

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ రేట్లు పెంచటాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. గత మూడు నెలలుగా దేశవ్యాపితంగా కరోనా వచ్చి ప్రజలు ఉపాధి కోల్పోయారు. కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టంగా ఉన్న పరిస్థితుల్లో ప్రజలపై భారాలు మోపడం సిగ్గుచేటు. ప్రపంచమంతా పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గుతున్న వేళ దేశంలో గ్యాస్ ధరలను తగ్గించాల్సింది పోయి పెంచడం గర్హనీయం. గత నెల జమ చేయాల్సిన సబ్సిడీని ఇప్పటి వరకు కేంద్రం జమ చేయలేదు. ఎంతో ఆర్భాటంగా గ్యాస్‌పై సబ్సిడీ ఇచ్చి పెరిగిన గ్యాస్ భారాన్ని ప్రజలపై మోపబోమని ప్రకటించి ప్రజలందరూ కష్టకాలంలో ఉన్న సమయంలో గ్యాస్ ధరలు పెంచడాన్ని సిపిఐ(యం) వ్యతిరేకిస్తున్నది. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి